సాక్షి
వైఎస్ఆర్ జిల్లా
శుక్రవారం । 27 । జనవరి । 2023



538 బస్తాల రేషన్ బియ్యం స్వాధీనం

బద్వేలులో అక్రమ రవాణాకు సిద్ధంగా ఉంచిన 538 బస్తాల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. - 8లో



రేపు దేవదేవుని రథోత్సవం

దేవుని కడప బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం రథోత్సవం జరగనుంది. - 10లో

గరిష్టం/కనిష్టం
31.2/15.2

వాతావరణం

జిల్లాలో గురువారం 15.2 – 31.2 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గంటకు 5.5 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి.
-కడప అగ్రికల్చర్

జిల్లాలో ప్రగతి పరుగులు



జాతీయ పతాకానికి గౌరవ వందనం చేస్తున్న కలెక్టర్ విజయరామరాజు, ఎస్పీ అన్బురాజన్ తదితరులు



పోలీసుల పెరేడ్‌ను తిలకిస్తున్న కలెక్టర్ విజయరామరాజు



భారత మాత వేషధారణలో విద్యార్థిని

- ప్రజల ఇళ్ల వద్దకే సంక్షేమ ఫలాలు
- ప్రాజెక్టుల్లో పుష్కలంగా నీటి నిల్వలు
- వ్యవసాయం, రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత
- రైతులకు పగటిపూటే 9 గంటల నాణ్యమైన విద్యుత్
- వైఎస్సార్ చేయూతతో మహిళల ఆర్థిక పరిపుష్టి
- పారిశ్రామికాభివృద్ధికి పటిష్ట చర్యలు
- 74వ గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ విజయరామరాజు వెల్లడి

కడప కార్పొరేషన్: వైఎస్సార్ జిల్లాలో ప్రగతి పరుగులు పెడుతోందని జిల్లా కలెక్టర్ విజయరామరాజు అన్నారు. గురువారం స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో 74వ గణతంత్ర వేడుకలు వైభవంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం చేశారు. అనంతరం జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్‌తో కలిసి మైదానంలో పెరేడ్‌ను పరిశీలించారు. ఆ తర్వాత వివిధ ప్లాటూన్లు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎందరో అమరవీరులు చేసిన త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా జిల్లా సర్వతోముఖాభివృద్ధికి అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు కృషి చేస్తున్నారన్నారు. దేశంలోనే ఆదర్శవంతంగా గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా సంక్షేమ పథకాలను ప్రజల ఇళ్ల వద్దకే ప్రభుత్వం తీసుకెళుతోందన్నారు. జిల్లాలో వర్షాలు పుష్కలంగా కురవడం వల్ల సాధారణ వర్షపాతం 632 మి.మీలుకాగా, ఇప్పటివరకూ 639 మి.మీల వర్షపాతం నమోదైందన్నారు. ముఖ్యమంత్రి కృషి ఫలితంగా జిల్లా చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా వరుసగా మూడో ఏడాది గండికోట ప్రాజెక్టులో పూర్తి సామర్థ్యం మేరకు 26.85 టీఎంసీల నీటి నిల్వ చేసుకున్నామన్నారు.ఈ ప్రాజెక్టులోకి కృష్ణా వరదనీటిని తీసుకు వచ్చేందుకు ప్రభుత్వం రూ.604.80కోట్లు విడుదల చేసిందన్నారు. జిల్లాలోని 11 ప్రాజెక్టుల్లో గరిష్ట స్థాయి 77.283 టీఎంసీలకు గాను ప్రస్తుతం 50.967 టీఎంసీల నీటిని నిల్వ చేసుకున్నామన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన 13,236 కోట్లతో సాగునీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు. జిల్లాలో 2022–23 సంవత్సరానికి ఖరీఫ్ సీజన్‌లో 1,72,511 ఎకరాల సాధారణ విస్తీర్ణానికి గాను 2,33,537 ఎకరాల్లోనూ, రబీ సీజన్‌లో 3,72.656 ఎకరాల సాధారణ విస్తీర్ణానికిగాను ఇప్పటి వరకూ 2,47,373 ఎకరాల్లో వివిధ పంటలను సాగు చేశారన్నారు. వైఎస్సార్ రైతు భరోసా, పీఎం కిసాన్ ద్వారా రెండు విడతలుగా రూ.192.96కోట్లు అందించామన్నారు. లక్షా 64వేల 745 మంది రైతులతో ఈకేవైసీ చే యించి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపామన్నారు. వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకం ద్వారా 2021 ఖరీఫ్‌లో 90,553 మంది రైతులకు రూ.286 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. 432 రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు అందిస్తున్నామన్నారు. గత అక్టోబర్ మాసంలో కురిసిన అధిక వర్షాల వల్ల జిల్లాలో 6,785 ఎకరాల్లో నష్టపోయిన ఉద్యాన పంటలకు పెట్టుబడి రాయితీ కింద 3508 మంది రైతులకు రూ.4.11కోట్లు నష్ట పరిహారం ఇచ్చామన్నారు. జగనన్న జీవక్రాంతి, డాక్టర్ వైఎస్సార్ సంచార పశు ఆరోగ్య సేవా పథకం, జగనన్న పాలవెల్లువ, వైఎస్సార్ పశు నష్ట పరిహార పథకం ద్వారా రైతులకు మేలు చేస్తున్నామన్నారు. మూడున్నరేళ్లలో 97,543 మందికి కొత్తగా పింఛన్లు మంజూరు చేసి రూ.39.64కోట్లు అదనంగా ఖర్చు చేస్తున్నామన్నారు. వైఎస్సార్ చేయూత పథకంతో 92191 మంది మహిళలకు రూ.470.67కోట్లు ఆర్థిక సాయాన్ని అందించామని, వైఎస్సార్ ఆసరా ద్వారా 21058 సంఘాలకు రెండు విడతల్లో రూ.346.31కోట్లు జమ చేశామన్నారు. జిల్లాలో అర్హత ఉన్న పేదలందరికీ ఇంటి స్థలాలు ఇచ్చామని, అన్ని రకాల మౌలిక వసతులతో రూ.1993కోట్ల వ్యయంతో లక్షా 9వేల గృహ నిర్మాణాలను చేపట్టామన్నారు. లక్షా 11వేల 114 వ్యవసాయ విద్యుత్ పంపుసెట్లకు 686 ఫీడర్ల ద్వారా 9 గంటలు పగటిపూట నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఈ ఏడాది నిర్దేశించిన 61లక్షల పనిదినాలకు గాను రూ.61.11లక్షల పనిదినాలు కల్పించడంలో వందశాతానికిపైగా ప్రగతి సాధించామన్నారు. జిల్లాలో 22 భారీ పరిశ్రమలు రూ.14686కోట్ల పెట్టుబడితో స్థాపితమై 16475 మందికి ఉపాధి కల్పిస్తున్నాయన్నారు. సింగిల్ డెస్క్ విధానం ద్వారా 2016 నూతన పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేశామన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా రూ.170కోట్లతొట 2521 పనులు చేపట్టి 776 పనులు పూర్తి చేశామని, 127128 కొళాయి కనెక్షన్లు ఇచ్చామన్నారు. కడపలో రూ.248 కోట్లు, ప్రొద్దుటూరులో రూ.524 కోట్లు, బద్వేల్‌లో రూ.130కోట్లు, కమలాపురంలో రూ.93కోట్లతో అభివృద్ధి పనులు సాగుతున్నాయన్నారు. పులివెందుల పట్టణాన్ని రాష్ట్రంలోనే మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దడంలో భాగంగా రూ.633.19కోట్లతో రహదారులు, రూ.100 కోట్లతో యూజీడీ రూ.500 కోట్లతో మెడికల్ కళాశాల పనులు పురోగతిలో ఉన్నాయని వివరించారు. జిల్లా అభివృదికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు



నృత్యం చేస్తున్న విద్యార్థిని



నృత్యం చేస్తున్న చిన్నారి

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం పోలీస్ పెరేడ్ మైదానంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. శ్రీచైతన్య హైస్కూల్(వేంపల్లి), చెమ్ముమియ్యాపేట జిల్లా పరిషత్ హైస్కూల్, వేంపల్లి వివేకానంద హైస్కూల్, సాయి విజ్ఞాన్ హైస్కూల్(కడప), ముద్ర డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి. అనంతరం వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను కలెక్టర్ సందర్శించారు. జేసీ సాయికాంత్ వర్మ, అదనపు ఎస్పీలు వికాస్ డూడి, పేర్న కుమారి, డీఆర్‌ఓ గంగాధర్ గౌడ్, ట్రైనీ కలెక్టర్ రాహుల్ మీనా, ఆర్డీఓ ధర్మచంద్రారెడ్డిలు పాల్గొన్నారు.



మహిళా పోలీసుల ప్రదర్శన



పోలీసు సాహసకృత్యం



ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన



పోలీసు జాగిలం విన్యాసం



గుర్రాలపై స్కూలు విద్యార్థులు

గరుడునిపై ఘనశ్యాముడు



ముత్యపు పందిరి వాహనంలో స్వామి, అమ్మవార్లు

కడప కల్చరల్: మాఢవీధులన్నీ భక్తిభావంతో భజనలు చేస్తున్న భక్తులతో నిండిపోయాయి. ఒకవైపు మంగళ వాయిద్యాల హోరు... మరోవైపు కళాకారుల కోలాటాలు...ప్రతిధ్వనించిన గోవిందనామ స్మరణలు.. మనసారా ఎదురుచూస్తున్న భక్తులను కరుణించేందుకు గజరాజ రక్షకుడు ఘనశ్యాముడు విష్ణుమూర్తి గరుడునిపై కొలువుదీరాడు. దేవుని కడప శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదవరోజు గురువారం ఉదయం శ్రీ రుక్మిణి సత్యభామ సమేతుడైన కాళీయమర్దనుడిగా స్వామిని అలంకరించి ముత్యపు పందిరి వాహనంలో కొలువుదీర్చారు. భక్తుల గోవింద నామ స్మరణల మధ్య పల్లకిని తిరుమాఢ వీధులలో ఊరేగించారు. భక్తులు పల్లకీ మోసేందుకు పోటీలు పడ్డారు. స్వామి దివ్య తేజోరూపుడై రాత్రి ప్రియ వాహనమైన గరుడినిపై మాఢవీధుల్లో భక్తులను కరుణించాడు. వీధుల్లో ప్రతి ఇంటి వద్ద భక్తులు స్వామికి పూజాద్రవ్యాలు సమర్పించి హారతులు, తీర్థం స్వీకరించారు. తమ ఇంటి ముంగిటకే వచ్చి కరుణిస్తున్న కడప రాయడిని కనులారా తిలకించి పులకించిపోయారు.



గ్రామోత్సవంలో భక్తుల కోలాటం

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి

కడప ఎడ్యుకేషన్: ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా పరిషత్తు చైర్మన్ ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. 74వ గణతంత్ర వేడుకలను పురస్కరించుకుని గురువారం జెడ్పీ ఆవరణంలో వైస్ చైర్మన్ బాలయ్యయాదవ్‌తో కలిసి జాతీయ జెండాకు వందనం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రూ. 2548.84 లక్షలతో జిల్లాలో సీపీడబ్ల్యుఎస్ స్కీమ్‌లకు మరమ్మతులు చేశామన్నారు. అలాగే 303.28 లక్షల జిల్లా పరిషత్తు సాధారణ నిధులతో 105 పనులను అభివృద్ధి చేశామన్నారు. రూ. 337.54 లక్షల ఇసుక వేలం నిధులతో 88 పనులను, రూ. 414.90 లక్షల సీనరేజ్ నిధులతో 128 పనులను, రూ. 33 లక్షలతో స్టేట్ ఫైనాన్స్ కమిషన్ నిధులతో 7 పనులను మంజూరు చేశామన్నారు. సీఈఓ సుధాకర్‌రెడ్డి, డిప్యూటీ సీఈఓ రమణారెడ్డి, వివిధ సెక్షన్ల ఏఓలు పాల్గొన్నారు.



జాతీయ జెండాకు వందనం చేస్తున్న జిల్లా పరిషత్తు చైర్మన్ ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి

కడప కేంద్ర కారాగారం నుంచి ఖైదీ విడుదల



కడప కేంద్రకారాగారం నుంచి విడుదలైన ఖైదీ

కడప అర్బన్: తక్కువ శిక్ష పడి 60 శాతం మేరకు శిక్షను అనుభవిస్తున్న ఖైదీలను విడుదల చేయాలని భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. ఇందులో భాగంగా కడప కేంద్ర కారాగారంలో శిక్ష అనుభవిస్తున్న ఖైదీ దాసరి వెంకటసుబ్బారెడ్డిని గురువారం గణతంత్ర వేడుకల అనంతరం విడుదల చేశారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ ఐఎన్‌హెచ్ ప్రకాష్ మాట్లాడుతూ ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా సత్ప్రవర్తన కలిగిన ఖైదీల విడుదల జాబితాలో ముగ్గురి పేర్లను ప్రతిపాదించామన్నారు. వీరిలో దాసరి వెంకట సుబ్బారెడ్డిని విడుదల చేయాలని ఉత్తర్వులు వచ్చాయన్నారు.

జిల్లా అభివృద్ధికి ఐక్యంగా కృషి

అట్‌హోంలో కలెక్టర్ విజయరామరాజు

కడప కోటిరెడ్డిసర్కిల్: రాజ్యాంగ స్ఫూర్తితో దేశ సమైక్యత, సమగ్రత కోసం అన్ని రంగాల్లో జిల్లా అభివృద్ధికి ఐక్యంగా కృషి చేద్దామని కలెక్టర్ విజయ రామరాజు పిలుపునిచ్చారు. 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం రాత్రి జిల్లా కలెక్టర్ బంగ్లా ప్రాంగణంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో అట్ హోం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్ జిల్లాకు అభివృద్ధిలో ఒక ప్రత్యేక గుర్తింపు తీసుకు రావాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరుకు చెందిన నృత్య తరంగిణి మాస్టర్ శ్రావణ్ బృందం, కడప కళాకారుడు డి.శివప్రసాద్ నృత్యం, సర్వశిక్ష అభియాన్ పీఓ ప్రభాకర్‌రెడ్డి అన్నమయ్య కీర్తన, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు అధికారులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రతిభకనబరిచిన కళాకారులను కలెక్టర్ మెమెంటోతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్, జేసీ సాయికాంత్‌వర్మ, డీఎఫ్‌ఓ సందీప్‌రెడ్డి, శిక్షణ కలెక్టర్ రాహుల్ మీనా, డీఆర్వో గంగాధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ విజయరామరాజు

తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలి



పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసమూర్తికి మెగా చెక్కును అందజేస్తున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, కలెక్టర్ విజయరామరాజు, నగర మేయర్ సురేష్‌బాబు తదితరులు

- విద్యార్థులకు కలెక్టర్ విజయరామరాజు, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సూచన
- హైదరాబాదు పబ్లిక్ స్కూలులో 43 మంది దళిత విద్యార్థుల ఉచిత విద్యకు సీఎస్ఆర్ స్కీమ్ నిధులు
- మౌరిటెక్ ఫౌండేషన్ ద్వారా ఫేజ్–2 కింద రూ. 60 లక్షలు విడుదల

కడప కోటిరెడ్డిసర్కిల్ : ఉన్నత ఆశయంతో అత్యున్నత స్థానానికి ఎదిగి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని జిల్లా కలెక్టర్ విజయరామరాజు, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిలు సంయుక్తంగా విద్యార్థులకు సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీసీ హాలులో మౌరి టెక్ ఫౌండేషన్ సౌజన్యంతో హైదరాబాదు పబ్లిక్ స్కూలులో విద్యను అభ్యసిస్తున్న 43 మంది ఎస్సీ ఎస్టీ స్పాన్సర్డ్ విద్యార్థుల చదువు కోసం రూ. 60 లక్షల మెగా చెక్కును కలెక్టర్ విజయరామరాజు, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, మేయర్ సురేష్‌బాబుతో కలిసి విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో వైస్ ప్రిన్సిపాల్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సీఎస్ఆర్‌స్కీమ్ ద్వారా నిధులు మంజూరు చేశామన్నారు. ఈ విషయంలో ప్రత్యేక చొరవ చూపిన కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. విశాఖ పట్టణంలోని మౌరి టెక్ ఫౌండేషన్ సంస్థ ద్వారా ఫేజ్–2 కింద మొత్తం 43 మంది విద్యార్థులకు రూ. 60 లక్షలను హైదరాబాద్ పబ్లిక్ స్కూలుకు చెల్లించామన్నారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ హైదరాబాదు పబ్లిక్ స్కూలులో చదువుతున్న ఎస్సీ ఎస్టీ విద్యార్థుల ఫీజులకు సంబంధించి తల్లిదండ్రులు సమస్యను తెలియజేసినప్పుడు పదవ తరగతి వరకు పిల్లలపై ఎలాంటి భారం పడకుండా ప్రభుత్వం చూసుకుంటుందని వారికి హామీ ఇచ్చామన్నారు. అందులో భాగంగా మౌరిటెక్ సంస్థ సహకారంతో ఫేజ్–1 కింద ఫీజు మొత్తం రూ. 33,76,370 చెల్లించామన్నారు. అలాగే ప్రస్తుత సంవత్సరానికి ఫేజ్–2 కింద రూ. 60 లక్షల మెగా చెక్కును పాఠశాలకు అందజేయడం సంతోషదాయకం అన్నారు. పిల్లలు బాగా చదివి ప్రయోజకులై తల్లిదండ్రులు, జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలని కోరారు. జేసీ సాయికాంత్‌వర్మ, ట్రైనీ కలెక్టర్ రాహుల్‌మీనా, డీఆర్వో గంగాధర్‌గౌడ్, హైదరాబాదు పబ్లిక్ స్కూలు వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసమూర్తి, సాంఘిక సంక్షేమశాఖ జేడీ జయప్రకాశ్, మౌరి ఫౌండేషన్ సంస్థ సభ్యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

● ఉత్తమ సేవకు ప్రశంస

ఉత్తమ సేవలు అందించిన వారికి ప్రశంస లభించింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కడప పోలీస్‌పరేడ్ మైదానం ఇందుకు వేదికైంది. జిల్లాలో వివిధ శాఖల్లోని అధికారులు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ విజయరామరాజు చేతుల మీదుగా గురువారం ప్రశంసా పత్రాలు అందజేశారు.



కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న ఎస్పీ తుషార్ డూడి



సందీప్‌రెడ్డి, డీఎఫ్‌ఓ | కృష్ణారావు, ఏఎస్పీ | ప్రేరణకుమార్, ప్రొద్దుటూరు డీఎస్పీ | గంగాధర్‌గౌడ్, డీఆర్వో



రామ్మోహన్, జీఎన్ఎస్ఎస్ స్పెషల్ కలెక్టర్ | ధర్మచంద్రారెడ్డి, కడప ఆర్డీఓ | శ్రీనివాసులు, ఆర్డీఓ, జమ్మలమడుగు | వెంకటేశ్వర్లు, ఆర్డీఓ, పులివెందుల | వెంకటరమణ, ఆర్డీఓ, బద్వేలు | రామునాయక్, ఎస్‌డీసీ, జీఎన్ఎస్ఎస్ | చంద్రమోహన్, ఎస్‌డీసీ, టీజీపీ | నరసింహులు, ఎస్‌డీసీ, జీఎన్ఎస్ఎస్

యదుభూషణరెడ్డి, డ్వామాపీడీ | అనిల్‌కుమార్‌రెడ్డి, పాడా ఓఎస్‌డీ | శ్రీలక్ష్మి, సెక్రటరీ, అడా | ప్రభాకర్‌రెడ్డి, డీపీఓ | దీప్తి, జిల్లా ఉపాధి కల్పనాధికారి | వెంకటరావు, సీపీఓ, కడప | శ్రీనివాసరెడ్డి, ఎస్ఈ, పంచాయతీరాజ్ | వీరన్న, ఎస్ఈ, డబ్ల్యుఎస్

మహేశ్వర్‌రెడ్డి, ఎస్ఈ, ఆర్అండ్‌బీ | రఘునాథ్, ఓఎస్‌డీ, కలెక్టరేట్ | సరిత, ఎస్ఈ, టీజీపీ | మల్లికార్జునరెడ్డి, ఎస్ఈ, జీఎన్ఎస్ఎస్ | మునిశంకరయ్య, ఎస్ఈ, ఏపీఎస్ పీడీసీఎల్ | మీరా ప్రసాద్, డీటీసీ, కడప | ప్రభాకర్‌రెడ్డి, సమగ్ర శిక్ష అభియాన్ పీఓ,కడప | శ్రీనివాసులురెడ్డి, ఆడిట్ అధికారి, కడప

మహమ్మద్ ఆజాద్, డీడీ, వయోజనవిద్య, కడప | రాణి, పీడీ, సీడీపీఓ, కడప | వెంకట సుబ్బయ్య, ఈడీ, ఎస్సీ కార్పొరేషన్ | వెంకటేశ్వర్లు, డీడీ, ఖజానాశాఖ, కడప | జయప్రకాశ్, జేడీ, సోషల్ వెల్ఫేర్,కడప | మోహన్‌రెడ్డి, పీడీ, మెప్మా | బ్రహ్మయ్య, ఈడీ, మైనార్టీ కార్పొరేషన్ | కృష్ణ కిశోర్, ఏడీ, వికలాంగుల శాఖ

భాషా మోహిద్దీన్, స్పెషల్ ఆఫీసర్, స్పోర్ట్స్ స్కూలు, కడప | నాగరాజు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి, కడప | హైమావతి, డీసీహెచ్ఎస్, కడప | వెంకటేశ్వరరావు, సూపరింటెండెంట్, రిమ్స్ | బలరామకృష్ణ, పీడీ, నేషనల్ హైవే | సుబ్బారెడ్డి, డీఎస్ఓ, కడప | అర్జున్‌రావు, డీఎం, సివిల్ సప్లయ్ కార్పొరేషన్, కడప | సుభాషిణి, జిల్లా కో ఆపరేటివ్ ఆఫీసర్, కడప

శంకర్‌బాలాజీ, ఏసీ, దేవాదాయశాఖ | నరసింహారెడ్డి, డీఎం, మార్క్‌ఫెడ్ | విజయకుమార్, డీఎం, ఆగ్రోస్ | కనక ప్రసాద్‌రావు, ఏడీ, సర్వేఅండ్ ల్యాండ్స్ | కృష్ణయ్య, పీడీ, హౌసింగ్ | శ్రీనివాసమూర్తి, జోనల్ మేనేజర్, ఏపీఐఐసీ | జయలక్ష్మి, జీఎం, జిల్లా పరిశ్రమలశాఖ | వెంకటేశ్వరరెడ్డి, డీడీ, గనులు భూగర్భశాఖ

సురేంద్రనాథ్ రెడ్డి, ఈఈ, ఏపీ ఎంఎస్ఐడీసీ | చెన్నకేశవరెడ్డి, ఈఈ, పబ్లిక్ హెల్త్ | దుర్గాప్రసాద్, ఎల్‌డీఎం, కడప | బి.శివారెడ్డి, కడప డీఎస్పీ | నాగరాజు, జమ్మలమడుగు డీఎస్పీ | వంశీధర్‌గౌడ్, మైదుకూరు, డీఎస్పీ | వాసుదేవన్, దిశ డీఎస్పీ | చెంచుబాబు, ఫ్యాక్షన్ జోన్ డీఎస్పీ | రమణయ్య, ఏఆర్ డీఎస్పీ

ఆకట్టుకున్న శకటాలు

కడప కార్పొరేషన్ : గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రగతి శకటాల ప్రదర్శన కనువిందు చేసింది. ఈ వేడుకలను కడపలోని పోలీస్ పరేడ్ మైదానంలో గురువారం నిర్వహించారు. వ్యవసాయ, దాని అనుబంధ శాఖలు, పశుసంవర్థక శాఖ, జిల్లా నీటి యాజమాన్యసంస్థ, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, జిల్లా పౌర సరఫరాల, విద్యా, స్త్రీ, శిశు సంక్షేమ, అటవీ, జలవనరుల, పురపాలక, పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణ, వైద్య, ఆరోగ్య, ఏపీ వైద్య విధాన పరిషత్, జీజీహెచ్, విద్యుత్, ఇంధన, జిల్లా సర్వే, భూ రికార్డుల, గ్రామీణాభివృద్ధి, మెప్మా, పోలీసు, అగ్నిమాపక శాఖలు శకటాలను ప్రదర్శించాయి. ఉత్తమంగా శకటాలను తీర్చిదిద్దిన శాఖలకు కలెక్టర్ బహుమతులను అందజేశారు. మొదటి బహుమతిని వ్యవసాయ, అనుబంధ శాఖలు, రెండవ బహుమతిని డ్వామా, మూడవ బహుమతిని ఇంధన వనరుల శాఖ శకటాలు, అటవీ, పంచాయతీరాజ్, జిల్లా పరిషత్, ఆర్‌డబ్ల్యూఎస్, హౌసింగ్ శాఖలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

ఒళ్లు గగుర్పొడిచేలా విన్యాసాలు

రక్షణ శాఖ, స్పెషల్ పార్టీ పోలీసుల ఆధ్వర్యంలో హోస్టేజ్ రెస్క్యూ టీం శత్రువుల దాడి నుంచి వీఐపీ వాహనాన్ని, అందులోని వారిని ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడిన తీరు పోలీసుల అసాధారణ నైపుణ్యానికి నిదర్శనంగా నిలిచింది. విజ్‌డమ్ స్కూల్ విద్యార్థులు నిర్వహించిన గుర్రపుస్వారీ ప్రదర్శన ఆకట్టుకుంది. పోలీసు శాఖ, దిశా పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో మహిళా పోలీసులు చేసిన కత్తి, కర్రసాము విన్యాసాలు, ఆత్మరక్షణలో మహిళలు తమను తాము ఎలా కాకపాడుకోవాలో తెలుపుతూ చేసిన ప్రదర్శన, చైన్ స్నాచర్ నుంచి కాపాడుకొనే విధానం చూపరులను కట్టిపడేశాయి. వీటితో పాటు దిశ పోలీసులు చేసిన ఆత్మరక్షణ పద్ధతులు, వైఎస్సార్ స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన పిరమిడ్లు, జిమ్నాస్టిక్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పోలీసు శాఖలోని క్లూస్ టీంలో అత్యంత కీలక పాత్ర పోషించే డాగ్స్ షో ఉత్సాహభరితంగా సాగింది. శిక్షణ పొందిన శునకాలు కలెక్టర్, ఎస్పీలకు పుష్పగుచ్ఛాలు అందజేసి, వందనం చేశాయి. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు వాటిని నుంచి రక్షించుకోవడం, అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పించేలా అగ్నిమాపక శాఖ చేసిన ప్రదర్శనలు అబ్బురపరిచాయి.



మొదటి బహుమతి పొందిన వ్యవసాయ శాఖ శకటం



ఆదర్శగ్రామ శకటం



విద్యా శాఖ శకటం



గృహ నిర్మాణ శాఖ శకటం



స్వయం సహాయక సంఘాలకు రుణాన్ని అందజేస్తున్న కలెక్టర్ విజయరామరాజు

సమరయోధుల వారసులకు ఘన సత్కారం



స్వాతంత్ర్య సమరయోధులు, వారి వారసులను కలెక్టర్ విజయ్ రామరాజు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. జమ్మలమడుగు మండలం సున్నపురాళ్ల గ్రామానికి చెందిన టేకూరి సుబ్బారావు కుమారుడు టేకూరి సురేష్, సీకేదిన్నె మండలం ఊటుకూరు గ్రామానికి చెందిన వేల్పుల సుబ్బయ్య సతీమణి నారాయణమ్మ, చెన్నూరు మండలానికి చెందిన పెడబల్లి బాలయల్లారెడ్డి వారసురాలు అరుణాదేవి, అదే మండలానికి చెందిన బుద్దారెడ్డి శేషన్న వారసురాలు రమాదేవి, సింహాద్రిపురం మండలానికి చెందిన కొప్పుల నారాయణరెడ్డి కుమారుడు రామక్రిష్ణారెడ్డి, కదిరి రామిరెడ్డి కుమార్తె వీరలక్షుమ్మ, అదే మండలంలోని వె.కొత్తపల్లి గ్రామానికి చెందిన చవ్వా బాలిరెడ్డి వారసులైన శివశంకర్‌రెడ్డి, ముసలిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన సింగం శివారెడ్డి కుమారుడు విశ్వనాథ్‌రెడ్డి, ముద్దనూరు మండలం డీఎన్ పల్లె గ్రామానికి చెందిన వల్లెపు వెంకటసుబ్బయ్య వారసులు రఘురామమూర్తి, ఎర్రగుంట్ల మండలం చిలంకూరుకు చెందిన ఆలూరు ఫక్కీరప్ప కుమారుడు శరత్‌బాబు, కడప మండలానికి చెందిన ఎక్స్ నాయక్ పి.రత్నయ్య, తొండూరు మండలం ఆగడూరు గ్రామానికి చెందిన సారెడ్డి అశ్వర్థరెడ్డి కుమారుడు చంద్రశేఖర్‌రెడ్డిలను ఘనంగా సన్మానించారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ ఉచిత శిక్షణ : Mobile Repair Course (5G), C.C.Camera Training Govt. Quta 20 అడ్మిషన్లు ఉచితం + Scholarship దూర ప్రాంతాల వారికి Sunday Classes. Kadapa: 9542606074 [H-792581]

REAL ESTATE

LAND FOR SALE

■ గుడ్‌సర్వీస్ రెడ్ శాండిల్ ఫాం ల్యాండ్స్ ప్రాజెక్టు ఆఫర్ ఎకరం కొన్నవారికి కారు గిఫ్ట్, అర ఎకరం కొన్నవారికి ఆల్టో కారు, పావు ఎకరం కొన్న వారికి బుల్లెట్ గిఫ్ట్. ఫ్రాంచేజిల కొరకు ✆ 9440663568 [G-779514]

SERVICES

■ పర్సనల్, బిజినెస్, ప్రాపర్టీ, ల్యాండ్స్ & వ్యవసాయ భూములపై మార్టిగేజ్ చేసుకొని అతి తక్కువ వడ్డీకి, వారం రోజులలో రుణం ఇవ్వబడును. ఏజెంట్స్ కావలెను. సంప్ర॥ 7836035286, 8901923173. [W-775803]

బంగారం కొనబడును

■ మీ బంగారం, వెండి, డైమండ్స్, బ్యాంక్స్ / ఫైనాన్స్‌లో తాకట్టు వున్నవి, మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్ / షిఫ్టింగ్ (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్మెంట్) గోల్డ్ ట్రేడింగ్ కం. 73821 14647 [V- 6048]

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 90009 92521 [B-2284]

బ్యుటీషియన్ కోర్సు

■ కేవలం 4999/-లకే బ్యుటీషియన్ కోర్సు నేర్పించి సర్టిఫికేట్ ఇవ్వబడును. టైలరింగ్, మగ్గం వర్క్ నేర్పబడును. ఆకుల వీధి, 8555066584. [C-1161874]

CHANGE OF NAME

■ I K.Mohammed Riyaz (Old Name) S/o K.Mohammad Bakshu Saheb residing at D.No.3-145-7-A-1,Prasanth Nagar,7th Cross, Madanapalli(P&M),Annamayya Dist,A.P, India here by declare that I have changed my name Kovilakuntala Mohammed Riyaz (New Name). [T-636]

HEALTH CARE

ఆయుర్వేదం

■ బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యం లేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడను. సంప్ర: 9603055647, 7995392747 [G-932]

WANTED

■ MH Interiors లో పనిచేయుటకు Marketing Executives, Supervisor, Accounts Tally, Salary (10,000 to 18,000). Ph; No:9642531333 [C-781300]

■ పల్లా హాస్పిటల్ 7 రోడ్ సర్కిల్ నందు పనిచేయుటకు నర్సింగ్ స్టాఫ్ (M/F), అకౌంటెంట్, HR, వార్డ్ బాయ్స్ కావలెను. సంప్ర: 9849040153. [C-781296]

■ WANTED Sales Executives, Mechanics Intrested Candidates Can Walk in Sri Durga Motors, Vinayaka nagar, Kadapa. Cell: 9381650799. [C-1161281]

■ క్రాంతి ఫిల్లింగ్ స్టేషన్ ఇండియన్ ఆయిల్ నందు పనిచేయుటకు పంప్ బాయ్స్ & గర్ల్స్ కావలెను. జీతం: 11,500, near RTC, సంప్ర॥ 9705826592. [C-1161826]

■ ప్రముఖ ఆటో మొబైల్ రంగంలో సేల్స్ ఎగ్జిక్యూటివ్స్‌గా పనిచేయుటకు ఆసక్తి కలవారు అభ్యరులు ఒంటిమిట్ట, నందలూరు, రాజంపేట, రైల్వేకోడూరు, బద్వేలు, పోరుమామిళ్ళ, పులివెందుల, వేంపల్లి ఏరియాలలో కావలెను. కడపలో Exchange Evalutor-1 కావలెను. సంప్ర: 8886667275. hyundaimdh@gmail.com [C-1161868]

■ ప్రముఖ బ్యాంక్ నందు పని చేయుటకు డిగ్రీ అర్హత కల CSO, క్లర్క్, క్యాషియర్, బ్యాంక్ ఆఫీసర్ అర్జెంటుగా కావలెను. (M/F) ఒరిజినల్ సర్టిఫికేట్‌తో సంప్రదించండి: 9063089233. [NA-10425]

■ VIP's ఇంట్లో పేషెంట్ ని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను, ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, Rmp. Dr., Q: 5th - డిగ్రీ, 10-30 వేలు జీతం. భో+రూం ఫ్రీ. Hyd. ఫోన్: 7995365999. [HA-743]

■ నెల్లూరుటౌన్ నందు పని చేయుటకు సెక్యూరిటి గార్డ్స్ కావలెను. రూం ఫ్రీ, జీతం: 11,500/- + PF, ESI కలదు. నెలకు 4 సెలవులు కలవు. సంప్రదించండి: 80083 59490, 87904 09528. [NA-5284]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-779862]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

స్పెషల్ డ్రైవ్‌లో 170 కేసులు

కడప అర్బన్ : జిల్లా వ్యాప్తంగా గురువారం స్పెషల్ డ్రైవ్‌లో మొత్తం 170 కేసులను నమోదు చేశారు. ఇందులో హెల్మెట్ లేని కేసులు 150, సీట్‌బెల్ట్ ధరించని 20 మందిపై కేసులను నమోదు చేసినట్లు ఎస్పీ తెలియజేశారు. హెల్మెట్, సీటుబెల్ట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పేర్కొన్నారు.

కర్ణాటక మద్యం పట్టివేత

కడప వైఎస్ఆర్ సర్కిల్ : జిల్లాలోని కడప ఎస్ఈబీ స్టేషన్ పరిధిలో గల ఖాజీపేట వద్ద గురువారం కర్ణాటక మద్యాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. బి.మఠం మండలానికి చెందిన శివరామకృష్ణ కర్ణాటక నుంచి మద్యాన్ని తరలిస్తున్నట్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమాచారం రావడంతో గురువారం తెల్లవారుజామున ఖాజీపేట వద్ద అనుమానాస్పదంగా ఉన్న కారును తనిఖీ చేశారు. అందులో అక్రమంగా తరలిస్తున్న 50 కేసుల కర్ణాటక మద్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయమై శివరామకృష్ణ దంపతులను ఎస్పీ కార్యాలయంలో విచారణ చేస్తున్నట్లు సమాచారం. ఇంకా అధికారికంగా వివరాలు తెలియాల్సి ఉంది.

గాయపడిన వ్యక్తి మృతి



మృతుడు నజీర్ అహ్మద్‌ఖాన్

చెన్నూరు : రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి చెందాడు. చెన్నై-బళ్లారి జాతీయ రహదారిలోని చెన్నూరు పోలీసుస్టేషన్ పరిధిలో ఉన్న పాలెంపల్లె వద్ద సైకిల్‌పై వెళుతున్న పఠాన్ నజీర్ అహ్మద్‌ఖాన్ (47)ను బుధవారం రాత్రి మోటారు సైకిల్ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఆయనను కడప రిమ్స్‌కు తరలించగా పరిస్థితి విషమించడంతో.. తిరుపతికి తరలిస్తుండగా మార్గంమధ్యలో రాజంపేట వద్ద మృతి చెందాడు. కడప నగరం మట్టిపెద్దపులి ప్రాంతానికి చెందిన నజీర్ అహ్మద్‌ఖాన్ పాలెంపల్లె వద్ద రహదారిలో ఉన్న ఐచర్ లారీ వర్క్‌షాప్‌లో మెకానిక్‌గా పని చేసే వాడు. రోజు లాగానే డ్యూటీ ముగించుకుని ఇంటికి వస్తుండగా మోటారు సైకిల్ ఢీకొంది. మృతుడికి భార్యాపిల్లలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ శ్రీనివాసులురెడ్డి తెలిపారు.

వివాహిత ఆత్మహత్య



మృతి చెందిన సుభాషిణి

బద్వేలు అర్బన్ : పట్టణంలోని శివానగర్‌లో గురువారం రాత్రి పోసిబోయిన సుభాషిణి (31) అనే వివాహిత ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని శివానగర్‌కు చెందిన సుభాషిణికి 14 ఏళ్ల క్రితం గోపవరం మండలం ఎర్రిచిన్నాయపల్లె గ్రామానికి చెందిన నరసింహులుతో వివాహమైంది. గ్రామంలోనే నివసిస్తున్న వీరికి ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కొన్ని నెలలుగా కడుపునొప్పితో బాధపడుతున్న సుభాషిణి పట్టణంలోని తల్లిదండ్రుల వద్ద ఉంటూ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుంటూ ఉండేది. అయితే గురువారం సాయంత్రం తల్లిదండ్రులు ఓ పని నిమిత్తం బయటికి వెళ్లగా.. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. తల్లిదండ్రులు ఇంటికి వచ్చేసరికి ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించింది. ఈ ఘటనపై మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అర్బన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అటవీ అధికారులకు జింక పిల్ల అప్పగింత

వేముల : వేములలో శనివారం పొలాల నుంచి జింక పిల్లను కుక్కలు తరుముకుంటూ రావడంతో వేములకు చెందిన బ్రహ్మానందరెడ్డి అనే ఇంట్లోకి వెళ్లింది. దీంతో అతను ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఇడుపులపాయలోని అటవీ శాఖ అధికారులకు జింక పిల్లను అప్పగించినట్లు బ్రహ్మానందరెడ్డి తెలిపారు.



ఫారెస్ట్ అధికారులకు జింక పిల్లను అందిస్తున్న బ్రహ్మానందరెడ్డి

కారుకు నిప్పు పెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు

కారుకు నిప్పు పెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు

వేంపల్లె : వేంపల్లె పట్టణంలో వాహనాలకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడం మళ్లీ మొదలు పెట్టారు. ఇటీవల కాలంలో నాలుగు మోటార్ బైకులకు, ఒక కారుకు నిప్పు పెట్టడం జరిగింది. పోలీసులు నిఘా పెట్టి ఒక మానసిక రోగిపై అనుమానం వ్యక్తం చేసి అదుపులోకి తీసుకుని మానసిక ఆసుపత్రికి తరలించారు. కొద్ది రోజులు మౌనంగా ఉన్న గుర్తు తెలియని దుండగులు మళ్లీ రంగంలోకి దిగి వాహనాలకు నిప్పు పెట్టడం జరుగుతోంది. వేంపల్లెలోని తిరుమల సినిమా థియేటర్ వద్ద మహమ్మద్ రఫికి చెందిన కొత్త కారుపై గురువారం తెల్లవారుజామున పెట్రోలు పోసి నిప్పు పెడుతుండగా మహిళలు చూసి కేకలు వేశారు. దీంతో దుండగులు పరారైనట్లు ఆ ప్రాంత వాసులు తెలిపారు. తెల్లవారుజామున 5 గంటల సమయం కావడంతో మహిళలు కేకలు వేయడంతో స్థానికులు వచ్చి మంటలను అదుపు చేశారు. వేంపల్లెలో వరుసగా వాహనాలకు నిప్పు పెడుతుండటంతో పోలీసులకు ఛాలెంజ్‌గా మారింది. సీఐ ఇంటి సమీపంలో ఈ ఘటన జరగడం గమనార్హం.

క్లస్టర్ల విభజనలో రాయలసీమకు అన్యాయం



ఎంపీ మిథున్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కడప ఆకాశవాణి సిబ్బంది

రాయచోటి : క్లస్టర్ల విభజన పేరుతో కేంద్ర ప్రభుత్వం రాయలసీమ ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేస్తోందని పలువురు కడప ఆకాశవాణి సిబ్బంది రాజంపేట ఎంపీ పీవీ మిథున్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. గురువారం రాయచోటిలోని పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో ఎంపీని పలువురు సిబ్బంది కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర విభజన అనంతరం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో విజయవాడ, విశాఖపట్నం క్లస్టర్లను ఏర్పాటు చేసిందన్నారు. కానీ రాయలసీమ ప్రాంతాన్ని విస్మరించిందన్నారు. వైఎస్సార్ జిల్లా కడపలో 60 ఏళ్ల క్రితం ఆకాశవాణి కేంద్రాన్ని ప్రారంభించారన్నారు. ఈ కేంద్రాన్ని క్లస్టర్‌గా చేసేందుకు అన్ని అర్హతలు ఉన్నాయన్నారు. ఎలాంటి అదనపు భారం లేకుండా కడపను క్లస్టర్‌గా ప్రకటించే అవకాశం ఉన్నా రాయలసీమ పరిధిలోని అన్ని ఆకాశవాణి కేంద్రాలను విజయవాడ క్లస్టర్ పరిధిలోకి చేర్చడం అన్యాయమన్నారు. చారిత్రకంగా, సాంస్కృతికంగా, సాహిత్య, కళా రంగాలలో ఎంతో విశిష్టత కలిగిన రాయలసీమలోని కడప కేంద్రాన్ని క్లస్టర్‌గా ప్రకటించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని వారు కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎంపీ ఈ విషయాన్ని కేంద్ర సమాచార, ప్రసారశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. కాగా, కడప కలెక్టరేట్‌లో ఉన్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి కూడా ఈ మేరకు వినవతిపత్రం అందజేశారు. ఆయన కూడా ఈ విషయాన్ని పార్లమెంటులో ప్రస్తావిస్తానని తెలిపారు.

538 బస్తాల రేషన్ బియ్యం స్వాధీనం



స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యం లారీ

బద్వేలు అర్బన్ : పట్టణంలోని వేర్వేరు ప్రాంతాల్లో అక్రమ రవాణాకు సిద్ధంగా ఉంచిన 538 బస్తాల రేషన్ బియ్యాన్ని గురువారం తెల్లవారుజామున ఆర్డీవో ఆకులవెంకటరమణ స్వాధీనం చేసుకున్నారు. ఆర్డీవోకు వచ్చిన సమాచారం మేరకు స్వయంగా రంగంలోకి దిగిన ఆయన స్థానిక లక్ష్మీపాలెం ప్రాథమికోన్నత పాఠశాల సమీపంలో అక్రమంగా తరలించేందుకు లారీలోకి ఎక్కిస్తున్న 23,350 కిలోల 350 బస్తాలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే మార్తోమానగర్‌లోని ఓ ఇంటిలో నిల్వ ఉంచిన 9400 కిలోల 188 బస్తాల రేషన్ బియ్యాన్ని కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ రెండు దాడుల్లో 32,750 కిలోల 538 బస్తాల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని డ్రైవర్ రాంప్రసాద్‌తోపాటు రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ ఉంచిన సురేంద్ర, సునీల్‌లపై అర్బన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అర్బన్ సీఐ జి.వెంకటేశ్వర్లు కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ చంద్రశేఖర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.